మహిళపై దాడి చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి - కాకినాడ

తునికి చెందిన గింజాల లక్ష్మి(38)పై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేరిన ఆమె పరిస్థితి అత్యంత దారుణంగా ఉందని తెలిపారు. తునికి చెందిన రాజు పేటలో తొమ్మిది మంది గడ్డి కోసుకుంటున్న ఆమె విచక్షణా రహితంగా దాడి చేశారన్నారు. ఆమెను దూసర్లపూడి గురువారం జిజిహెచ్‌కు వెళ్లి పరామర్శించారు. మహిళకు పూర్తి వైద్యం అందించి కాపాడాలని ప్రభుత్వ అధికార వర్గాలను కోరారు. ఆమెకు ప్రాణ రక్షణ ఇవ్వాలన్నారు. సమాజంలో పెరుగుతున్న మహిళా వేధింపులకు గింజాల లక్ష్మి ఉదంతం ఒక ఉదాహరణగా రమణరాజు పేర్కొన్నారు.

అంతా...తర్జన భర్జన

- ఇకపై నూతన రిజిస్ట్రేషన్ విధానం..
- దస్తావేజులు ప్రభుత్వం ఆధీనంలోనే
- కార్డు ప్రైమ్ 2.0 విధానంతో మల్లగుల్లాలు
- జీవనోపాధి కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్న దస్తావేజు లేఖర్లు

కాకినాడలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

భూముల రిజిస్ట్రేషన్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.35 కోట్లు వెచ్చించి నూతనంగా అమలు చేస్తున్న కార్డు ప్రైమ్ 2.0 రిజిస్ట్రేషన్ విధానం గందరగోళంగా మారుతోంది. నూతన విధానం వల్ల క్రయవిక్రయదారులకు ఎంతో లబ్ధి కలుగుతుందని ప్రభుత్వం అంటుంటే, కష్టాలు, నష్టాలు, తీవ్ర ఇబ్బందులు సమస్యలు ఉంటాయని ప్రజలు, క్రయవిక్రయదారులు పేర్కొంటున్నారు. కాగా ఈ గందరగోళం మధ్య రిజిస్ట్రేషన్లు నిలిచిపోతుండటంతో ప్రభుత్వం భారీగా ఆదాయాన్ని కోల్పోతోంది. పైలెట్ ప్రాజెక్ట్‌గా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామం, విజయవాడలో నూతన విధానాన్ని అమలుచేస్తున్నామని ఎదురయ్యే సాంకేతిక సమస్యలను అధిగమించి ఈ నెల 15 తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామని, అంతవరకు పాత విధానాన్నే కొనసాగిస్తామని ప్రభుత్వం పేర్కొంటోంది.

రిజిస్ట్రేషన్ విధానం ఇలా..

రాష్ట్రంలో ఇంతవరకు భూములు, ఆస్తుల, రిజిస్ట్రేషన్లు, కార్డు 1.0 విధానంలో నిర్వహిస్తున్నారు. కార్డు అంటే (కంప్యూటర్ ఎయిడెడ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్) ఈ విధానాన్ని ఆధునికీకరించి, సాంకేతికతను జోడించి కార్డు ప్రైమ్ 2.0 విధానంలో రిజిస్ట్రేషన్లు సెప్టెంబర్ 1 నుంచి 15 వరకు పైలెట్ ప్రాజెక్టుగా ద్రాక్షారామం, విజయవాడలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 15 అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అమలుచేస్తామని ప్రభుత్వం పేర్కొంటోంది. ఈ విధానంలో భూముల రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు మధ్య వర్తులైన దస్తావేజు లేఖర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం రూపొందించిన వెబ్‌సైట్‌లో క్రయవిక్రయదార్ల పేర్లు, చిరునామా, భూమి విస్తీర్ణం, ఇరువురి ఆధార్‌కార్డులతో పాటు మరో ఇరువురి సాక్షుల ఆధారకార్డులు సమర్పిస్తే, ముందుగా బుక్ చేసుకొన్న స్లాట్ ప్రకారం. రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన నమూనాలో వివరాలన్నీ పొందుపరుస్తారు. ఈ వివరాల ఆధారంగా కంప్యూటర్ తెరపై దస్తావేజు రూపొందుతుంది. క్రయవిక్రయదారుల, సాక్ష్యులు వేలి ముద్రలు తీసుకొని, వాటిని ముందుగా సమర్పించిన వారి ఆధార్ కార్డులలోని వేలిముద్రలను ఆన్‌లైన్‌లో పోల్చుకొని, వారందరి సంతకాలను డిజిటల్ ద్వారా -సేకరించి వెబ్‌సైట్ నమూనాలో పొందుపరుస్తారు. విక్రయించబోయే భూమి విస్తీర్ణాన్ని సర్వే నెంబర్లను కూడా పొందుపరిస్తే ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజు కూడా నిర్ణయిస్తారు. ఈ మొత్తాన్ని కొనుగోలుదారుడు నేరుగా తన ఖాతా నుంచి ప్రభుత్వ ఖాతాకు ఆన్ లైన్‌లో బదిలీచేయవచ్చు. లేదా పాతవిధానంలో వలే బ్యాంకులో చలాన కట్టి వీటి రసీదులను స్కాన్ చేసి ఆన్‌లైన్లఓ పొందుపరిస్తే ఇచ్చిన స్లాట్ ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతుంది.

లింకు.. ఒరిజినల్ డాకమెంట్లు పొందాలంటే కష్టమే?

రైతులు, గృహ యజమానులు తమకు రుణాలు అవసరమైనప్పుడు సాధారణంగా తమకు సమీపంలో ఉన్న వాణిజ్య, వ్యవసాయ బ్యాంకులు, సొసైటీల్లో ఒరిజినల్, లింకు డాక్యుమెంట్లను కుదువ పెట్టి రుణాలు పొందుతుంటారు. అయితే కార్డు ప్రైమ్ 2.0. విధానంలో ఒరిజినల్ డాక్యుమెంట్లు ప్రభుత్వ కంప్యూటర్‌లో ఉంటాయని, క్రయం పొందిన వ్యక్తికి డూప్లికేట్(జిరాక్స్) దస్తావేజీలు మాత్రమే ఇస్తారు. అవసరమైతే సర్టిఫైడ్ కాపీలు (నకలు) ఇస్తామని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇలా అయితే తాము, లింక్, ఒరిజినల్ డాక్యుమెంట్లు లేకుండా రుణాలు ఎలా పొందుతామని ప్రజల ప్రశ్నిస్తున్నారు. తమ వద్ద ఒరిజినల్ డాక్యుమెంట్లు లేకుంటే తమ ఆస్తులకు భద్రత ఎలా ఉంటుందని తెలిపారు.

నూతన పద్ధతిలో అన్నీ సమస్యలే...

బ్రిటిష్ కాలం నుంచి అమల్లో ఉన్న రిజిస్ట్రేషన్ విధానాన్ని కాదని, ప్రభుత్వం తీసుకొచ్చిన కార్డు ప్రైమ్ 2.0 విధానం వల్ల ఎన్నో సమస్యలు, నష్టాలు ఎదురవుతాయని దస్తావేజు లేఖర్లు పేర్కొంటున్నారు. క్రయవిక్రయాల విషయంలో డాక్యుమెంట్లను, ప్రభుత్వ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ అధికారులు కాని ప్రజలు కాని సొంతంగా డాక్యుమెంట్లను తయారుచేసుకొని నమోదు చేసుకోవచ్చని ప్రభుత్వం చెబుతుందన్నారు. చాలా మందికి భూ క్రయవిక్రయాలపై అవగాహన ఉన్నప్పటికీ, డాక్యుమెంట్లు తయారీపై అవగాహన ఉండదన్నారు. ప్రజలు తయారుచేసుకున్న దస్తావేజుల్లో తప్పులుంటే సవరణ చేయడం సాధ్యం కాదని లేఖర్లు అంటున్నారు. పూర్వ విధానంలో ఒప్పుదల పత్రాలతో తప్పులను సవరించుకునే వీలుండేదన్నారు. పాత విధానంలో రోజుకు 30 రిజిస్ట్రేషన్లు జరిగితే, నూతన విధానంలో 50 రిజిస్ట్రేషన్లు జరగాలని ప్రభుత్వం టార్గెట్ విధించిందన్నారు. పలు సాంకేతిక సమస్యలతో మొదటి రెండు రోజులలో కేవలం 10 లోపు రిజిస్ట్రేషన్లు మాత్రమే జరిగాయన్నారు. నూతన విధానం పై ప్రజలు విముఖత చూపితే రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉందని వారంటున్నారు.

'చలో తుని' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

ఈ నెల 14న 'చలో తుని' సామూహిక రాయభారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు అన్నారు. జగ్గంపేట యుటిఎఫ్ హోమ్‌లో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రొంగల ఈశ్వరరావు మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పునరుద్ధరించి, సంక్షేమ పథకాల అమలు చేయాలని, పెండింగ్ పరిహారాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 14 మంత్రి దాడిశెట్టి రాజా ఇంటి వద్ద భవన కార్మికుల సామూహిక రాయబారానికి వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. సంక్షేమ బోర్డు నిధులు రూ.2,500 కోట్లను ప్రభుత్వం దారిమళ్లించడం తగదన్నారు. ఈ నిధులను తక్షణమే సంక్షేమ బోర్డుకు జమ చేయాలన్నారు. పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలన్నారు. 2019లో తెచ్చిన ఇసుక పాలసీ కారణంగా 26 మంది భవన కార్మికులు చనిపోవడానికి వైసిపి ప్రభుత్వం కారణమైందన్నారు.. చనిపోయిన కార్మికులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం అందించి ఆ కుటుంబాల్ని ఆదుకోవాలన్నారు. భవన నిర్మాన కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. జనసేన నాయకులు సూర్యచంద్ర మాట్లాడుతూ భవన కార్మికులు జరిగిన అన్యాయంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దష్టికి తీసుకువెళ్లి భవన కార్మికులకు అండగా నిలుస్తామన్నారు. వారి పోరాటాలకు మద్దతు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ మండల కన్వీనర్ బోరా సత్తిబాబు, దుర్గప్రసాద్, కొల్లి సత్తిబాబు, సురేంద్ర, రెల్లి కృష్ణ, టి.జీవా, శ్రీనివాస్, టి.శివదుర్గ, యుటిఎఫ్ నాయకులు పివివి.సత్యనారాయణ, ఆశా నాయకులు లలిత తదితరులు పాల్గొన్నారు.

రవికుమార్‌కు 'అద్దేపల్లి' పురస్కారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రముఖ కవి, విమర్శకుడు అద్దేపల్లి రామమోహనరావు పేరున ఇస్తున్న అద్దేపల్లి రామమోహనరావు సాహిత్య విమర్శ పురస్కారం 2023వ సంవత్సరానికి ప్రముఖ విమర్శకుడు తిరుపతికి చెందిన మేడేపల్లి రవికుమార్‌కి ప్రదానం చేయనున్నారు. మేడేపల్లి రవికుమార్ విమర్శకునిగా, వక్తగా పేరొందారు. తెలుగు కవిత్వంపై సాధికారికంగా వ్యాఖ్యానించ గలిగిన విమర్శకుల్లో ఆయన ఒకరు. ఈ పురస్కారాన్ని ఇంత వరకూ రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, కడియాల రామమోహనరాయ్, కాత్యాయనీ విద్మహే, పాపినేని శివశంకర్, కెపి.అశోక్‌కుమార్‌లకు అందించారు. అద్దేపల్లి రామమోహనరావు జన్మదినం 9న కాకినాడలో జరిగే సభలో ఈ పురస్కారం అందించనున్నారు.

నిప్పు అయితే భయం ఎందుకు?

చంద్రబాబుపై జమ్మలమడక విమర్శ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

'నేను నిప్పు' అని చెప్పుకునే బాబు ఐటి శాఖ ఇచ్చిన నోటీసులకు ఎందుకు భయపడుతున్నారని వైసిపి ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్, ఎపి స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు. 2019లో కూడా మల్లెల బాబ్జి ద్వారా పొడిపించుకుని, తనకు ప్రాణ హాని ఉందని కాపాడాలని సింపతీ డ్రామాలాడినా ప్రజలు నమ్మకుండా వైసిపికి ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఐటీ కేసుల్లో అడ్డంగా దొరికి పోయినా, ప్రజల్లో సింపతీ కోసం చంద్రబాబు పాత పాటనే మళ్లీ పాడుతున్నారన్నారు. ప్రజలకు అంతా తెలిసిపోయిందని చంద్రబాబును నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఎపిపిఎస్‌సి ద్వారా టిడిపి సింపతీదారులను ఒక గదిలోనే పెట్టి పరీక్ష రాయించుకుని ఉద్యోగాలు ఇప్పించారని నాగమణి ఆరోపించారు. 2020లో ఐటి శాఖ ఇచ్చిన నోటీసులకు ఇప్పటి వరకూ సమాధానం దాటవేస్తూ వచ్చిన చంద్రబాబును కేంద్రం అరెస్టు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం ఏంటని? నాగమణి ప్రశ్నించారు. పాదయాత్రలో ప్రభుత్వ లోపాలు చెప్పడం మానేసి, అధికారంలోకి రాగానే అంతు చూస్తాం... బట్టలిప్పి రోడ్డుపై ఊరేగిస్తాం... అని చెప్పడం దేనికి నిదర్శనమన్నారు. యువగళం పాదయాత్ర కాదు, యువ గంగాలం యాత్ర, యువ గరళం యాత్ర అని ఎద్దేవా చేశారు. గొడవలు సృష్టించడం కోసమే పాదయాత్రను రాత్రులు నిర్వహిస్తున్నార న్నారు. ప్రుడెన్షియల్ బ్యాంక్, కృషి బ్యాంక్, గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, అగ్రిగోల్డ్ తదితర ఫైనాన్సర్ సంస్థలను చంద్రబాబు నట్టేట ముంచాడన్నారు.

15 వరకు పోస్టల్ సేవింగ్స్ అకౌంట్ మేళా

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కాకినాడ డివిజన్ పరిధిలో పోస్టల్‌లోని వివిధ పథకాలకు సంబంధించి సేవింగ్స్ అకౌంట్ మేళా ఈ నెల 15 వరకూ నిర్వహిస్తున్నట్లు సామర్లకోట హెడ్ పోస్ట్ మాస్టర్ పి.రామవెంకటేశ్వరరావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బ్యాంకుల కంటే అధిక వడ్డీ ఇచ్చే పోస్టాఫీస్ సేవింగ్స్ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామర్లకోట పోస్టాఫీసు, బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ రికరింగ్ డిపాజిట్లు, ఇన్‌కమ్ స్కీములు, టైం డిపాజిట్లు సీనియర్ సిటిజన్స్ సేవింగ్ అకౌంట్లు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ మహిళా సమాన్ సేవింగ్ యోజన, సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలకు సంబంధించిన అకౌంట్లు ఈ మేళాలో అందుబాటులో ఉంటాయన్నారు. రూ.100 నుంచి సేవింగ్ అకౌంట్ ప్రారంభించుకోవచ్చని తెలిపారు. ఈనెల 15 వరకు కాకినాడ డివిజన్ పరిధిలోని అన్ని పోస్టాఫీసుల్లో సేవింగ్ అకౌంట్ మేళా జరుగుతున్నట్లు తెలిపారు.

త్రిమూర్తులు దంపతులకు ఘన సత్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

చిత్తశుద్ధి, అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రజల్లో గుర్తింపుతో పాటు, ఆవార్డులు వాటంత అవే వస్తాయని సామర్లకోట ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లయ్య పేర్కొన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై కలెక్టర్, డిఇఒ చేతుల మీదుగా ఆవార్డు అందుకున్న మాధవపట్నం ఎలిమెంటరీ పాఠశాల హెచ్‌ఎం ముంజు త్రిమూర్తులు దంపతులను గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఇఒలు వై.శివరామ కృష్ణయ్య, పి.పుల్లయ్య పాల్గొన్నారు. త్రిమూర్తులు సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు దంపతులను పూలమాలలు, దుశ్శాలువాలతో ఎంఇఒ, సర్పంచ్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ గోవిందరాజులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్, పెదబ్రహ్మదేవం త్రివర్ణ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రతిభ డైరెక్టర్ ఎస్‌వివిజి.ప్రకాష్, కరస్పాండెంట్ సుధారాణి, త్రివర్ణ హైస్కూల్ కరస్పాండెంటు తోటకూర వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శీకష్ణ జన్మాష్టమి విశిష్టత వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రతిభ హైస్కూల్ ప్రిన్సిపల్ సునతి, వైస్ ప్రిన్సిపల్ గౌరి, త్రివర్ణ హైస్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సామర్లకోట పట్టణంలో శ్రీ కష్ణ జన్మాష్టమి పూజలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక విఘ్నేశ్వర దియేటర్ ఎదురుగా ఉన్న శ్రీ కష్ణ ఆలయంలోనూ, బ్రౌన్ పేట 6వ వీదిలోని శ్రీ కష్ణ ఆలయంలోనూ జన్మాష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజల్లో వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ హైస్కూల్లో...

త్రివర్ణ హైస్కూల్లో...

ఎల్ఐసిలో మెరుగైన సేవలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పాలసీదారులకు మెరుగైన సేవలందించడంలో ఎల్ఐసి మంచి గుర్తింపు పొందిందని మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజాసూరిబాబురాజు అన్నారు. ఎల్ఐసి 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 1 నుండి 7 వరకు స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో నిర్వహించిన ఉత్సవాలు ముగింపు సభ గురువారం జరిగింది. ఎల్ఐసి మేనేజర్ ఎం.గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్ఐసి సేవలపై ప్రసంగించారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి స్టాఫ్ యూనియన్ నాయకులు ఎం.రామకృష్ణ, ఈశ్వర చంద్, గోపాల్, ఎల్ఐసి డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ సాయి శ్రీనివాస్, ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు జి.అబ్బులు, బి.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి మీటర్ల బకాయిలపై దృష్టి పెట్టండి

కమిషనర్ నాగనరసింహారావు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

నీటి మీటర్ల ద్వారా వసూలు కావాల్సిన బకాయిలపై దృష్టి సారించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బకాయిల వసూళ్లకు ఎఇలు ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఆయన కోరారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం నీటి మీటర్ల బకాయిలపై ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, రెవెన్యూ, విభాగానికి చెందిన అధికారులతో కమిషనర్ సమీక్షించారు. వివిధ విభాగాల సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్నందున, ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఎఇలు నీటి మీటర్ల బకాయిల వసూళ్ల బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. పన్నుల వసూళ్లకు సంబంధించి ఇప్పటికే నోటీసులు కూడా జారీ చేశామని కమిషనర్ చెప్పారు. నోటీసులకు స్పందించకపోతే కుళాయి కనెక్షన్లు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి బకాయిలను వసూలు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. నీటి మీటర్లు ఉన్న ప్రతి ఒక్కరు నగరపాలక సంస్థకు సహకరించి బకాయిలు చెల్లించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఆర్ఒలు చెక్కా రమణ, నిర్మలా కుమారి, డిఇ సుబ్బారావు, ఎఇలు వై.నాగేశ్వరరావు, లోవరాజు, రమేష్, సూర్యకుమారి, లక్ష్మి, విరూపాక్షం తదితరులు పాల్గొన్నారు.

9 గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -కరప

కరప మండలంలో తొమ్మిది గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ జి.ప్రసాద్ తెలిపారు. కరప విద్యుత్ సబ్ స్టేషన్లో వార్షిక మరమ్మతుల కారణంగా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరప, అరట్లకట్ట, గొడ్డటిపాలెం, జడ్.భావారం, కొరిపల్లి, పేపకాయలపాలెం, వలసపాకల, వేములవాడ, వాకాడ, పెద కొత్తూరు, చినకొత్తూరులో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు అధికారులకు సహకరించాలని కోరారు.

'మెడికవర్'లో పోలీసు సిబ్బందికి వైద్య సేవలు

ప్రారంభించిన ఎస్‌పి సతీష్‌కుమార్

ప్రజాశక్తి - కాకినాడరూరల్

పోలీస్ శాఖలో పని చేస్తున్న సిబ్బందికి హెల్త్ చెకప్‌లు మెడికవర్ హాస్పిటల్స్ ద్వారా అందిచనున్నారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య భద్రత స్కీమ్ ద్వారా వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఎస్‌పి కార్యాలయంలో కాకినాడ సెంటర్ హెడ్ సిద్ధారెడ్డి వైద్యబృందం ఎస్‌పిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీ స్పెషలిటీ వైద్య సేవలు, కష్టతరమైన శస్త్రచికిత్సలను కూడా విజయవంతంగా పూర్తిచేయగల వైద్య బృందం మెడికోవర్ హాస్పిటల్స్‌లో ఉండటంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ సెంటర్ హెడ్ సిద్ధారెడ్డి మాట్లాడారు. అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు తమ ఆసుపత్రిలో ఉన్నారన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్యకైనా పూర్తి స్థాయిలో అన్ని విభాగాల్లో చికిత్సలు అందుబాటులో ఉంటాయన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ ఆరోగ్య భద్రత పథకంతో అనుసంధానం చేసిన సందర్భంగా అవసరమైన ప్రతి ఒక్కరూ తమ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి శ్రీనివాస్, డిపిఒ మురళీకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, మార్కెటింగ్ హెడ్ పి.విజయ సారథి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్‌గేమ్స్‌కు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -కరప

రాష్ట్ర విద్యాశాఖ అధికారుల ఉత్తర్వుల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి ఆదేశాలతో పాఠశాలలు క్రీడా సమఖ్య ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేశారని కాకినాడ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ బివివిఎస్‌వి.ప్రసాద్ తెలిపారు. 2023-24 సంవత్సరానికి, విద్యాశాఖ అధికారులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎంపికలు నిర్వహిస్తారన్నారు. స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు అండర్ 14, 17, 19 విభాగాల్లో ఉంటాయన్నారు. పాఠశాల విద్యా శాఖ పరిధిలో అండర్ - 14, 17, ఇంటర్మీడియట్ విద్యా పరిధిలో అండర్-19 ఎంపికలు జరుగుతాయన్నారు. పాల్గొనే క్రీడాకారులు జ్ఞానభూమి యాప్ ద్వారా, స్కూల్ అకాడమిక్ మోనిటరింగ్ యాప్‌తో వారి పాఠశాల పాస్‌వర్డ్ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు. అందులో వివరాలు ఎంటర్ చేయాలన్నారు. మండల స్థాయి పోటీలు ఈనెల 10వరకూ జరుగుతాయన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, షటిల్, బాల్ బ్యాడ్మింటన్, త్రో బాల్, యోగా, టెన్నికాయిట్ విభాగాల్లో పోటీలుంటాయన్నారు. నియోజవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు ఈనెల 11 నుంచి 16 వరకూ అనంతరం జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. మండల స్థాయిలో మండల ఎంపిక కమిటీ, నియోజవర్గ స్థాయిలో నియోజకవర్గ ఎంపిక కమిటీ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో ఎంపిక కమిటీలు నిర్వహిస్తారని ప్రసాద్ తెలిపారు.

చిన్నారి ఆపరేషన్‌కు పలువురి సాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

వెన్ను సంబంధిత సమస్యతో బాధపడుతున్న గుర్రపాలేనికి చెందిన చిన్నారి లీలాశ్రీరాధ శస్త్రచికిత్స నిమిత్తం పలువురు సాయం అందించారు. లీలా పుట్టుకతోనే వెన్నుముఖ సమస్య కారణంగా నిలబడలేక, కూర్చోలేక ఇబ్బందులు పడుతుంది. వైద్యుల వద్దకు తీసుకెళ్లగా శస్త్రచికిత్స చేయాలని తెలిపారు. దీని నిమిత్తం రూ.5 లక్షలు అవుతుందని తెలిపారు. ఆమె తల్లిదండ్రులకు అంత స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న వైసిపి సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఒమ్మి రఘురాం, జడ్పిటిసి సభ్యులు బిందులతో పాటూ నీదూరి గణేష్, రుచి డాబా నాగేంద్ర కుమార్, బోండా రాజేష్, హెల్పింగ్ హ్యాండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1, 04,651 సేకరించారు. ఈ మొత్తాన్ని బాధితురాలి తల్లికి డాక్టర్ రఘురాం చేతుల మీదుగా గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు.

కార్టూ'నిజం'



ఉన్నా కూడా మనకు మాట్లాడే అవకాశం ఎప్పుడిస్తున్నారేవిటి..?

నేరాలు ఘోరాలు

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేరు కాలువలో బుధవారం సాయంత్రం స్నానానికి దిగి గల్లంతైన చిందాడ రాజరాజేశ్వరరావు మృతదేహం లభ్యమైందని పోలీసులు తెలిపారు. మృతుడు రాజేశ్వరరావు కాకినాడ మున్సిపాలిటీలో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఆయనకి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు.

బాలిక అదృశ్యం

ప్రజాశక్తి -ఉంగ్రాజవరం

మండలంలోని దమ్మెన్ను గ్రామానికి చెందిన కొల్లి శైలజ(16) కనపడటం లేదని తండ్రి సత్యనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.రామారావు గురువారం తెలిపారు. వివరాలు ఇవి.. సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం మోర్త జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లిన శైలజ సాయంత్రం తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. బాలిక ముక్కు పొడుం రంగు టాప్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉందని, 4.9 అడుగుల పొడవు, చామన చాయ కలిగి ఉందని, పదవ తరగతి చదువుతుందన్నారు. ఆచూకీ తెలిసినవారు నిడదవోలు సిఐ 94407 96659, ఉంగ్రాజవరం ఎస్ఐ 94407 96643 ఫోన్ నెంబర్లకు తెలియజేయాల్సిందిగా కోరారు.

మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

ప్రజాశక్తి-కొత్తపేట

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైనట్లు కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని వానపల్లి గ్రామం మాలకొండయ్య నగర్ కు చెందిన పలివెల వెంకటేశ్వరరావు గత కొంతకాలంగా మతి స్థిమితం సరిగా లేకపోవడంతో అప్పుడప్పుడు చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగివచ్చేవాడు. ఈనెల 4న సాయంత్రం 4 గంటల సమయంలో దుస్తులు తీసుకుని నేను వేరొకచోట కంపెనీ లో పని చేసుకుంటానని తన భార్య పద్మ కు చెప్పి ద్విచక్ర వాహనంపై వెళ్ళిపోయాడు. తన ఫోన్ పనిచేయకపోవడంతో ఆచూకీ కోసం బంధువుల ఇళ్లల్లో, చుట్టుపక్కన గ్రామాల్లో గాలించగా వెంకటేశ్వరరావు ఆచూకీ లభ్యం కాలేదు.దీనిపై తండ్రి నరసింహమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

సారా కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురవారం సారా బట్టీలపై ఎస్ఇబి ఎస్ఐలు జి సత్యనారాయణ, టి. నిరంజన్ రావు, సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో సారా తయారీ దారుడైన ఎ.అప్పారావు ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 10 లీటర్ల సారా ఒక టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ 20 కేజీల నల్లబెల్లం 2కేజీల అమ్మోనీయాన్ని స్వాధీనం చేసుకొన్నారు. ఈ దాడిలో 600 లీటర్ల పులిసిన బెల్లం ఊటని ధ్వంసం చేశామని ఎస్ఇబి ఎస్ఐలు తెలిపారు. ఈ ఘటనలో నిందితుడు అప్పారావును విచారణ చేయగా అతను ఇచ్చిన సమాచారం మేరకు కొత్తపెల్లి గ్రామానికి చెందిన మళ్లీ గణేష్ కి చెందిన గొడౌన్‌పై దాడి చేశారు. ఈ దాడిలో 2800 కేజీల నల్లబెల్లం స్వాధీనం చేసుకుని గణేశ ని అరెస్టు చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపించామని ఎస్ఇబి ఎస్ఐలు తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండలం సుబ్బరాయపురం గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి దుర్మరణం చెందాడు.వివరాలు ఇవి.. గ్రామానికి చెంది రాపాక నాగేశ్వరరావు (61) ఉదయం ఇంటి పని నిమిత్తం కంచె వేసే సమయంలో పామ్ ఆయిల్ ఆకు నరుకుతున్నారడు. ఈ సమయంలో ఇంటి ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వైరుకు కర్ర తాకడంతో విద్యుత్ షాకుకు గురై అక్కడికక్కడే మతి చెందాడు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు.

వేటకు వెళ్లి మత్స్యకారుని మృతి

ప్రజాశక్తి-అమలాపురం

అల్లవరం మండలం ఎస్.పల్లిపాలెం శివారు నక్కా రామేశ్వరం గ్రామం చెందిన అంగాడి సత్తిబాబు గురువారం సముద్రం మీద వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సత్తిబాబు భార్యకు, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అల్లవరం పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

దాడి ఘటనపై వికలాంగునికి క్షమాపణ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం స్థానిక గడియార స్తంభం వద్ద ఉన్న రమా ఐస్పార్లర్లో పనిచేస్తున్న బల్లా సత్యనారాయణ తనను దూషించడమే కాకుండా, దాడికి ప్రయత్నించాడని స్థానిక అబ్బిరెడ్డి రామదాసు కాలనీకి చెందిన వికలాంగుడు సుబ్రహ్మణ్యం సోమవారం స్పందనలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు స్పందించిన పోలీసు అధికారులు బల్లా సత్యనారాయణను గురువారం అదుపులోకి తీసుకొని విచారించారు. జరిగిన సంఘటన వికలాంగుడిని దూషించడం తప్పని ఒప్పుకొని వికలాంగుల సంఘాల గౌరవ అధ్యక్షులు వంటెద్దు వెంకయ్యనాయుడు సమక్షంలో వికలాంగుల సంఘాల నాయకులు అందరూ రెండు డిమాండ్లు ముందు పెట్టడగా బల్లా సత్యనారాయణ డిమాండ్లకు అంగీకరించాడు. వికలాంగుడిని ఏ షాపు వద్ద దూషించినాడో అక్కడే గడియార స్థంభం సెంటర్, శ్రీరామ ఐస్ పార్లర్ వద్ద క్షమాపణ చెప్పాలనీ అమలాపురం హరి మనోవికాస కేంద్రం నందు మానసిక దివ్యాంగులకు ఒకరోజు వారి ఖర్చుతో భోజనం ఏర్పాటు చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు కొప్పాడి సత్య వెంకటనాగరాజు, పెనుమాల నాగరాజు, నిమ్మకాయల సురేష్, నాగవరపు పరుశురాముడు, బొంతు శ్రీను, సాధనాల విఘ్నేశ్వరరావు, పచ్చమాల శ్రీను, సుంకర రాజు, బాలయ్య, పెనుమాల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

తానా కవి సమ్మేళనానికి తాతపూడికి ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

తానా ఆధ్వర్యంలో ఈనెల 9న అంతర్జాలంలో నిర్వహించే అంతర్జాతీయ కవి సమ్మేళనానికి తనకు ఆహ్వానం అందినట్టు యానాం గోపాల్‌నగర్‌కు చెందిన కవి తాతపూడి సోమశేఖరశర్మ తెలిపారు. కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా అంతర్జాలంలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కవి సమ్మేళనానికి తనను ఎంపిక చేసిన తానా సంస్థ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పలువురు కవులు కవి సమ్మేళనంలో పాల్గొన్ననున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా తాతపూడిని పలువురు అభినందించారు.

వీల్‌చైర్ అందిస్తున్న మునిస్వామి, రెడ్‌క్రాస్ సిబ్బంది

వీల్ చైర్ అందజేత

ప్రజాశక్తి - యానాం

వెన్నుముక సంబంధిత వ్యాధితో కొంతకాలంగా మంచానికే పరిమితమైన యానానికి చెందిన జాస్తి రవీంద్రకు రెడ్ క్రాస్ సంస్థ సమకూర్చిన వీల్ చైర్ ను యానాం పరిపాలనాధికారి మునిస్వామి గురువారం అందించారు. కలెక్టర్ హిమాన్సు శుక్లా ఆదేశాలు మేరకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ సూచనల మేరకు ఆ సంస్థ వైస్ చైర్మన్ పిన్నమరాజు వెంకటపతిరాజు, కోశాధికారి ముదునూరి సతీష్ రాజు ఆధ్వర్యంలో వీల్ చైర్‌ను ఏర్పాటు చేశారు. దీన్ని రవీంద్ర నివాసానికి వెళ్లి పరిపాలనాధికారి అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు బి.సుధాకర్, ఎం.శేఖర్, వై.రత్నప్రసాద్, వి.సుబ్బరాజు, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

కృష్ణుడు, రాధా వేషధారణల్లో చిన్నారులు

రీజెన్సీ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి -యానాం

స్థానిక మెట్టకూరు రీజెన్సీ పబ్లిక్ స్కూల్లో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్నారు. పలువురు చిన్నారులు రాధా, కృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టివిఎస్ఎస్వి.ప్రసాదరావు, సిహెచ్.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని కురకాళ్లపల్లిలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గురువారం జరిగింది. ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇస్తానన్న రూ.3వేల పింఛన్ ఇవ్వకుండా మోసం చేసి విడతల వారికి పెంచి నేటికీ రూ.2,750 మాత్రమే ఇస్తూ పెన్షన్ దారులను మోసం చేసిందన్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం, స్థానిక సంస్థల రిజర్వేషన్లు తగ్గించడం, 56 బి. సి. కార్పొరేషన్ లకు నిధులు ఇవ్వడంలేదన్నారు. అనంతరం ఇంటింటికి వెళ్లి గ్యారంటీ" హామీ పత్రము అందజేసి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

కొత్తపేట మండలం మందపల్లి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీబాబు గురువారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజావేదిక ఏర్పాటు చేసి వివిధ అంశాలపై సంతకాలు సేకరించి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాకా ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ధిని వివరించారు. అనంతరం మేరకు హామీ పత్రాలను అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగం గురించి, రైతు ప్రయోజనాల గురించి వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అసత్యాలను వల్లె వేస్తున్నారని, అబద్దాలను చెప్పడంలో మిగతా మంత్రుల కన్నా కాకాని ముందున్నారపి విమర్శించారు. రైతులకు పంటల బీమా పథకం అందించడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందన్నారు.

ఎంఎల్ఎ చిట్టిబాబును కలిసిన మంత్రి పినిపే

మామిడికుదురు : అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబును మంత్రి విశ్వరూప్ గురువారం సాధనంగా కలిసి ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంఎల్ఎ డాక్టర్ రవి వర్మ, చెల్లుబోయిన శ్రీనివాస్,తదితరులు కలిసి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

మండపేట : మండలంలోని ద్వారపూడిలోని బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత పక్వాడాలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుణం అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

8, 11, 12 తేదీల్లో తాళ్లరేవులో క్రీడా సంబరం

తాళ్లరేవు : 'ఆడుదాం ఆంధ్ర' అనే పేరుతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అథ్లెటిక్స్, ఆటల పోటీల సంబరం తాళ్లరేవులో నేడు మొదలుకానుంది. మండల స్థాయి స్కూల్ గేమ్స్ 8, 11, 12 తేదీల్లో తాళ్లరేవు, చొల్లంగి హైస్కూల్స్‌లో జరగనున్నాయని ఎంఇఒ ఎ.మంగాయమ్మ తెలిపారు. పోటీల్లో భాగంగా కబడ్డీ, బ్యాడ్మింటన్, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, యోగా, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు. 8న తాళ్లరేవు జడ్‌పిహెచ్ఎస్‌లో అండర్-14, 17 బాలురు, బాలికలకు అథ్లెటిక్స్, 11న ఎనిమిది విభాగాల్లో ఆటలలో పోటీలు, 12న చొల్లంగి జడ్‌పిహెచ్ఎస్‌లో అండర్-14, 17 బాలురు, బాలికలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్టు మండల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ వికెఆర్.తంబి తెలిపారు.

సత్యనారాయణకు ఘన సన్మానం

సత్యనారాయణను సత్కరిస్తున్న వైస్ ఎంపిపి నాగబాబు

ప్రజాశక్తి - జగ్గంపేట

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైన జగ్గంపేట గవర్నమెంట్ ప్రైమరీ (డిఎన్‌టి) స్కూల్లో పని చేస్తున్న గిరాని సత్యనారాయణను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి అత్తులూరి నాగబాబు, రాజా, ఎంపిడిఒ వసంత కుమార్, మండలంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపిపి నాగబాబు మాట్లాడుతూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్యనారాయణ ఎంపికవ్వడం హర్షణీయమన్నారు. ఎంఇఒ ఆర్.స్వామి మాట్లాడుతూ విద్యావృత్తిలో ఎనలేని సేవలందించిన గిరాని సత్యనారాయణ కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రానున్న కాలంలో మరిన్ని అవార్డులను సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఎంపిడిఒ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే విద్యావృత్తి చాలా పవిత్రమైందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'సిఎం జగన్‌తోనే అందరికీ న్యాయం'

ప్రజాశక్తి - పెద్దాపురం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. 6వ సచివాలయం పరిధిలోని పద్మనాభ కాలనీ తదితర ప్రాంతాలలో గురువారం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు త్సలికి సత్యభాస్కరరావు, విడదాసరి రాజా, పెంటకోట సత్తిబాబు, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, సచివాలయం అడ్మిన్ బి ప్రకాష్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కరపత్రం అందిస్తున్న దొరబాబు

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పెదపూడి

పెదపూడిలో రూ.61లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గురువారం ప్రారంభించారు. రూ.2 లక్షలతో నిర్మించిన జనార్ధన స్వామి ఆలయ పశ్చిమ వైపు ప్రహారీ, రూ.9 లక్షలతో ఎస్‌సి పేటలో నిర్మించిన సిసి డ్రెయిన్‌ను, రూ.10 లక్షలతో, పెదపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 50 మెట్రిక్ టన్నుల గొడౌన్‌ను, రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత దగ్గర చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారన్నారు. ఈ సేవలను ప్రజలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నూతనంగా నిర్మించిన గొడౌన్‌ను రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి, వైసిపి రాష్ట్ర కమిటీ సెక్రటరీ అద్దంకి ముక్తేశ్వరరావు, ద్వారంపూడి పద్మ, సర్పంచుల సమైక్య అధ్యక్షుడు కోసూరి వాసు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

టిబి రోగులకు పౌష్టికాహారం కిట్ల వితరణ

ప్రజాశక్తి - అన్నవరం

కాకినాడ సెజ్, అరబిందో సంస్థల సహకారంతో కాకినాడ జిల్లా తొండంగి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 25 మంది టిబి రోగులకు పౌష్టికాహార కిట్లను కుష్ఠ వ్యాధి నివారణా జిల్లా అధికారి డాక్టర్ ఆర్.రమేష్ ఆధ్వర్యంలో అరబిందో ప్రతినిధుల చేతులమీదుగా అందించారు. గురువారం తొండంగి పిహెచ్‌సిలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రూ.లక్ష విలువ చేసే కిట్లను ప్రధానమంత్రి టిబి ముక్తి భారత్ అభియాన్ పథకంలో భాగంగా పంపిణీ చేశారు. ఒక్కొక్క కిట్‌లో రూ.700 విలువ చేసే మూడు నెలలకు సరిపడా సరుకులు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ శిరీష, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అంబాజీపేట

ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి వి.గౌతమి అన్నారు. తొండవరంలో అంబాజీపేట పిహెచ్ సి ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. 15 మంది గర్భిణిలు, ఇద్దరు బాలింతలు, 61 మందికి బిపి, షుగర్, 36 మందికి జనరల్ వైద్య సేవలు అందించారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యం గా ఉండాలంటే వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జెవిఎస్ఆర్.ప్రసాద్, ఎఎన్ఎం జ్యోతి, రత్నకుమారి, ఎంఎల్‌హెచ్ పి.సుభాషిణి, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

సమగ్ర భూ సర్వే పేరుతో ఆదివాసులకు అన్యాయం

ప్రజాశక్తి - జగ్గంపేట

సమగ్ర భూ సర్వే పేరుతో అన్యాయం జరిగిందని వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జగ్గంపేటలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆదివాసీలు ధర్నాకు దిగారు. అఖిలభారత ఆదివాసీ సంఘ నాయకుడు జక్కంపూడి రాజు ఆధ్వర్యంలో జరిగిన ధర్నా, ర్యాలీలో జగ్గంపేట మండలం గోవిందపురానికి చెందిన పలువురు ఆదివాసీలు పాల్గొన్నారు. కొంత మంది అధికారులు, రాజకీయ నాయకుల అండదండలతో కొంతమందికి సర్వే నంబర్ 128లో పట్టాలు ఇవ్వడానికి సన్నద్ధమయ్యారన్నారు. వెంటనే జరిగిన అన్యాయాన్ని ఆదివాసీలతో కలిసి స్పందనలో ఈ నెల 4న ఫిర్యాదు చేశామని రాజు తెలిపారు. ఇప్పటికైనా నిజమైన ఆదివాసీలను గుర్తించి వారికి సర్వే నెంబర్ 128లో పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వినపర్తి నాగరాజు, కె.దుర్గారావు, కోట గణపతి, కె.నూకరత్నం, యు.బేబి, సిహెచ్.రామయ్యమ్మ, కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కరప

విద్యా రంగ సమస్యలపై ఈ నెల 8వ తేదీ నుంచి 14 వరకూ కాకినాడ జిల్లాలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర పోస్టర్‌ను కరప జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం ఆవిష్కరించారు. తుని నుంచి అన్నవరం, ధర్మవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, జగ్గంపేట, సామర్లకోట, పిఠాపురం మీదుగా కాకినాడ వరకు ఈ సైకిల్ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. దీన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు శైలు, సంజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సత్యనారాయణను సత్కరిస్తున్న వైస్‌ఎంపిపి

జెఎన్‌టియుకె ఎగ్జిక్యూటివ్ మెంబర్ 'బెజవాడ'కు సత్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

జెఎన్‌టియుకె ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన తిమ్మాపురం సర్పంచి బెజవాడ సత్యనారాయణను గురువారం సామర్లకోట మండల వైస్ ఎంపిపి పేర్నిడి వెంకటరాయుడు తదితరులు శాలువాలు, పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా బెజవాడ సత్యనారాయణ మాట్లాడుతూ తనకు ఈ పదవిని కేటాయించిన సిఎం జగన్‌కు, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు, జెఎన్‌టియుకె విసి జివిఆర్.ప్రసాదరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. బెజవాడను సత్కరించిన వారిలో గొంచాల ఉప సర్పంచి అమజాల రాణి, పంచాయతీ రాజ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు అమజాల దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

తూర్పు గోదావరి జిల్లా, కడియం మండలం, కడియం గ్రామానికి చెందిన పర్వతనేని వెంకటేశ్వరరావు గారి కుమారుడు పర్వతనేని మురళీ కృష్ణకు చెందిన సర్వే నెంబరు 473/2ఎ లో గల 242 చ॥గ ఖాళీ స్థలానికి చెందిన 873/2015 నెంబరు గల ఒరిజినల్ లింకు దస్తావేజులు కడియం సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఉన్న జిరాక్స్ సెంటర్ నుండి కడియం కేథలిక్ సిరియన్ బ్యాంక్ మధ్య మార్గములో పడిపోయినవి. ఈ దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరని కోరుచున్నాను.

పర్వతనేని మురళీకృష్ణ
మేకలదిబ్బ సెంటర్, కడియం,
కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
సెల్: 9133775799, 9490888529

బాండ్ పేపర్లు పడిపోయినవి

తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు పట్టణానికి చెందిన గంటా యస్సయ్య అను నేను నిడదవోలు పట్టణంలో మార్కెట్ రోడ్డులో వెళ్ళుచుండగా మా తండ్రి గారైన గంటా సల్యామ్ గారు చనిపోయినప్పుడు ప్రభుత్వం వారు అనగా 1) గంటా యస్సయ్య 2) గంటా విజయ్ కుమార్ 3) గంటా రత్నకుమారి అను ఆయన సంతానం అయిన మాకు యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిడదవోలు బ్రాంచ్ నందు ఫిక్స్‌డ్ డిపాజిట్ కలవు. 1) గంటా యస్సయ్య ది. 10-05-2018 బాండ్ నెంబరు 63510303002231, రూ.50,000/- 2) గంటా రత్నకుమారి ది.10-05-2018 బాండ్ నెంబరు 63510303002232, రూ.1,00,000/- 3) గంటా విజయకుమార్ ది.10-05-2018 బాండ్ నెం. 63510303002229, రూ.50,000/- రులతో మా ముగ్గురికి చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన బాండ్ పేపర్లు ది.26-08-2023వ తేదీన పోయినవి. ఎంత వెతికినా దొరికలేదు. అదే విధంగా పైన తెలిపిన బాండ్ పేపర్లు ఎవరికి తాకట్టు గాని, హామీగా గాని పెట్టియుండలేదని పై అధికారులు వారు బాండ్ పేపర్లు వెదికి ఇప్పించవలసిందిగా కోరుచున్నాను.

గంటా యస్సయ్య
తండ్రిం సల్యామ్ (లేటు), డో.నెం. 9-3-78,
నిడదవోలు, తూర్పు గోదావరి జిల్లా.
సెల్: 86886 55981

ఘనంగా మాస్టర్‌జీ పుట్టినరోజు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ జై బుద్ధుని పార్క్ నందు విశ్వజనా కళామండలి జాతీయ అధ్యక్షులు, మాస్టర్ జీ 72వ పుట్టినరోజు వేడుకలు గురువారం విశ్వజనా కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డీ నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. నాగేశ్వరరావు తదితరులు మాస్టర్ జీ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ 45 ఏళ్ల కిందట క్రితం మాస్టర్ జీ స్థాపించిన దళిత కళామండలి, విశ్వజనా కళామండలిగా రూపాంతరం చెందిన సందర్భంగా ఈనెల 15న అమలాపురం అంబేద్కర్ భవనము నందు వార్షికోత్సవం నిర్వహిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో మాతా రమాబాయి సంఘం మహిళా మండలి అధ్యక్షురాలు రజని, బిఎస్ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మట్ట వెంకటరావు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు జనిపెల్ల సత్యనారాయణ, ఆర్‌పిఐ రాష్ట్ర ప్రధాన అధ్యక్షులు పి.వి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

హరిబాబు అరెస్టు అప్రజాస్వామికం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కొవ్వూరు నియోజకవర్గానికి హోం మంత్రి వనితను కాకుండా మరో అభ్యర్థిని ప్రకటించాలని కోరిన వైసిపి కార్యకర్త, దళితుడు చిన్నం హరిబాబును పోలీసులు అర్ధరాత్రి కస్టడీలోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం ఎంత వరకూ సమంజసమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు ప్రశ్నించారు. హరిబాబు అరెస్టును ఆయన ఖండించారు. ఇది అప్రజాస్వామికమని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హరిబాబు మంత్రిని ఎలాంటి వ్యక్తిగత దూషణలకు పాల్పడలేదన్నారు. తన అభిప్రాయాన్ని మాత్రమే తెలిపాడన్నారు. భావ ప్రకటన స్వేచ్ఛ ప్రతి పౌరుడికీ ఉందని ఇందులో పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇది అధికార దుర్వినియోగమన్నారు. విమర్శకు ప్రతి విమర్శ చేయకుండా పోలీసులతో బెదిరించడం తగదన్నారు.

IN THE COURT OF THE 7th ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.506 / 2023
Between:
Tadala Sree Ramachandra Murthy ...Plaintiff
and
1) Kotti Durga Prasad
2) Kotti Suryavathi @ Surya Kumari ...Defendants
D1: Kotti Durga Prasad, S/o. Venkateswara Rao, aged 23 yrs., Business, D.No.5-280/1, Patavala Village, Tallarevu Mandal.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.15-09-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

మేడపాటి ధర్మారెడ్డి,
A.U.V. స్వామి, అడ్వకేట్స్
ప్రతాప్‌నగర్, కాకినాడ, సెల్: 9951311812

IN THE COURT OF THE 7th ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A. No.136/2023 in O.S.No.506/2023
Between:
Tadala Sree Ramachandra Murthy ...Petitioner/Plaintiff
and
1) Kotti Durga Prasad
2) Kotti Suryavathi @ Surya Kumari ...Respondents/Defendants
R1: Kotti Durga Prasad, S/o. Venkateswara Rao, aged 23 yrs., Business, D.No.5-280/1, Patavala Village, Tallarevu Mandal.

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్య పూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.15-09-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించ బడును. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

మేడపాటి ధర్మారెడ్డి,
A.U.V. స్వామి, అడ్వకేట్స్
ప్రతాప్‌నగర్, కాకినాడ, సెల్: 9951311812

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.349 / 2021 in O.S. No.1198 / 2021
Between:
Pilli Bhaskara Rao & others ...Petitioners/Plaintiffs
and
Garaga Veerraju & others ...Respondents/Defendants
To: **2) Garaga Surya Krishna Murthy**, S/o. Veerraju, aged 32 years, Cultivation, D.No.1-146, G.Bhavaram Village, Karapa Mandal.
3) Garaga Suryanarayana, S/o. Pattabhi, D.No.1-145, G.Bhavaram Village, Karapa Mandal.
4) Garaga Abhiram, S/o. Suryanarayana, aged 28 years, Private Employee, D.No.1-145, G.Bhavaram Village, Karapa Mandal.

పై నెంబరు దావా మరియు పిటిషన్‌లో ప్రతివాదులు/రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు/నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.29-09-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పై దావా/పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎన్.వి.వి. శ్రీరామమూర్తి
పితాని శ్రీనివాసరావు
అడ్వకేట్, డో.నెం.20-11-13, మెజిస్టిక్ వీధి, కాకినాడ, సెల్: 9848820708

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
I.A.No.513 / 2022 in O.S. No.913 / 2022
Between:
Nallamilli Veera Venkata Subba Reddy ...Petitioner/Plaintiff
and
Lanka Satish Kumar ...Respondent/Defendant
To:
Lanka Satish Kumar, S/o. Lanka Srinivasa Rao, aged 34 years, Employee, R/o. D.No.86-21-9, V.L.Puram, Rajamahendravaram

పై నెంబరు దావా మరియు పిటిషన్‌లో ప్రతివాది/రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు/నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.18-09-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పై దావా/పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును. (కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎన్.వి.వి. శ్రీరామమూర్తి
అడ్వకేట్
డో.నెం.20-11-13, మెజిస్టిక్ వీధి, కాకినాడ, సెల్: 9848820708

IN THE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S.No.1134 / 2022
Between:
Ramisetty Rajesh ...Plaintiff
and
Sagi Subba Raju ...Defendant
Defendant:
Sagi Subbaraju, S/o. Venkateswarluraju, Business, D.No.39-7-2/G1, 'Sri Nilayam', Rajendra Nagar area, Kakinada, Kakinada Urban.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది.25-09-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎన్.వి.వి. శ్రీరామమూర్తి
అడ్వకేట్
డో.నెం.20-11-13, మెజిస్టిక్ వీధి, కాకినాడ, సెల్: 9848820708

IN THE COURT OF THE 1st ADDL. SENIOR CIVIL JUDGE, KAKINADA
I.P. 27 /2023
Between:
Pati Srinu, S/o. Chandra Rao, aged 58 years, R/o. D.No.10-708, Dandupuntha, C/o. Sri Durgambika Fruits, Atchempeta Junction, Timmapuram, Kakinada Rural ... Petitioner
and
Saladi Satyanarayana Murthy and 4 others ...Respondents
Respondents:
1) Saladi Satyanarayana Murthy, S/o. Kondayya, aged 63 yrs., Cultivation, R/o. D.No.1-429, Ramanayyapeta, Kakinada.
2) Ch. Appa Rao, S/o. Bangarayya, aged 48 yrs., Business, D.No.5-125, Rayudupalem, Kakinada Rural Mandal.
3) Karanam Mahesh, S/o. Not known, aged 36 yrs., R/o. D.No.1-125, Vakalapudi, Kakinada Rural Mandal.
4) Bindana Anand, S/o. Sanjeeva Rao, aged 42 yrs., R/o. D.No.70-2-73, Godarigunta, Kakinada.
5) Galla Balaraju, S/o. Gangaraju, aged 45 yrs., R/o. D.No.5-157, Valasapakala, Kakinada Rural Mandal.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.22-09-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

G.కళ్యాణి, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9497998556